నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 27 మే 2024
పేజీలు 8

- గురువా.. ఇదేమి విడ్డూరం
- కళ్ళున్న కనిపించడం లేదన్నట్టు వ్యవహారం
- ప్రశ్నిస్తే.. చట్టాలే చుట్టాలంటారు..
- కాలేజీ టూ వసతి భవంతుల వరకు

**ఎమ్మిగనూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** నవ మంత్రాలయం నిర్మాణంలో దూసుకుపోతున్న శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధి.. సన్నిధానానికి వచ్చే భక్తుల కోసం శ్రీ మఠం అనేక చర్యలు చేపడుతుంది..శ్రీ మఠంలో అనేక మార్పులు తీసుకోచ్చింది. అయిన ఇక్కడ ఏదో కొంత పరిసరాల్లో కొరత కనిపిస్తుంది.. అది అధికంగా వసతుల కొరత అనే మిగతా 2లో

# గంటకో రేటు..ఆ జంటలకే "సపరేటు"



భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కళకళలాడుతున్న దృశ్యం

## "డిసి" విధుల్లో

# ఎప్పుడు ఉంటారో..?



డిప్యూటి కమీషనర్ కార్యాలయం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌చార్జ్ డిప్యూటీ కమీషనర్ (డిసి)గా బాధ్యతలు చేపట్టిన పటెం గురుప్రసాద్ విధులు అంతంత మాత్రమే నిర్వహిస్తున్నారని ఆరోపణ లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో రెగ్యులర్ డిసిగా పదోన్నతి పొందినా ఆయనలో మార్పు కనిపించడం లేదని సమాచారం. ఉమ్మడి జిల్లాలో ఆలయాల పర్యవేక్షణ అంతంతే.. మొదట్లో ఇన్‌చార్జ్ డిసిగా బాధ్యత లు చేపట్టిన గురుప్రసాద్ తాను అందరి మాదిరి కాదని మూడు రోజులు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ.. మూడు రోజులు ఉమ్మడి జిల్లా, రాయలసీమ జోన్‌లోని ఆలయాలను తనిఖీలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కానీ ఆచరణలో పెట్టడానికి ఆయనకు ముహూర్తం కుదిరినట్లు కనిపించడం లేదు. పర్యవేక్షణ లోపంతో జిల్లాలోని ఆలయాలు గ్రేడ్‌లు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. కార్యాలయంలో మిగతా 2లో

- ఇన్‌ఛార్జ్ డిసిగా విధులు అంతంతే..?
- రెగ్యులర్ డిసిగా విధులు అంతంతే..?
- ఉమ్మడి జిల్లాలో ఆలయాల పర్యవేక్షణ అంతంతే..?
- మూడు రోజులు కార్యాలయంలో విధులంటా..!
- మూడు రోజులు క్యాంపులంటా..!
- ఈ క్యాంపులలో ఏం పర్యవేక్షించారో..?

**మహానంది, మేజర్‌న్యూస్:** వర్షాకాలం ప్రారంభమైతే చాలు నల్లమల అటవీ ప్రాంతం నుండి ప్రవహిస్తున్న సెలయేర్ల వెంట వజ్రాల వేట కొనసాగుతుంది. ఈ వజ్రాల వేటలో వజ్రం దొరికేదెవరికో ఈ అన్వేషణలో అదృష్టవంతులెవరో నంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. మహానంది మండల పరిలలోని నంద్యాల-గిద్దలూరు రహదారి వెంట ఉన్న సర్వ నరసింహ స్వామి ఆలయ సమీపంలో ఈ వజ్రాల వేటలో వందలాది మంది ప్రజలు అదృష్టాన్ని పరిశీలించుకుంటున్నారు. ప్రతీ ఏడాది రాష్ట్రం నలుమూలల నుండి వందలాదిమంది ప్రజలు తరలివచ్చి వజ్రాల కోసం తమ వేటను కొనసాగిస్తుంటారు.గత కొన్నేళ్లుగా అన్వేషిస్తున్నా సరైన వజ్రం నాకు దొరికిందంటూ చెప్పే నాధుడు లేడు.ఆఊరి వాళ్లకు దొరికింది, ఈఊరి వాళ్లకు దొరికిందంటూ ప్రజల నుండి దుష్ప్రచారం సాగడంతో ప్రకాశం గుంటూరు, కర్నూలు, మిగతా 2లో

- ప్రతి ఏడాది అన్వేషిస్తున్న భక్తులు
- వీరిలో అదృష్టవంతులెవరో..?

## నల్లమలలో ప్రారంభమైన

# వజ్రాల వేట


గాజులపల్లి సర్వ నరసింహస్వామి ఆలయం వద్ద అన్వేషిస్తున్న ప్రజలు

## కౌంటింగ్ ఏజెంట్లు

# మొబైల్ ఫోన్లు తీసుకోరావద్దు

- జిల్లా కలెక్టర్ /జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** కౌంటింగ్ రోజున రాయలసీమ యూనివర్సిటీలోకి సాధ్యమైనంత వరకు కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది మొబైల్‌ఫోన్లు తీసుకరావద్దని, ఒకవేళ తీసుకవసేత మొబైల్ డిపాజిట్ సెంటర్‌లో మిగతా 2లో


పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

# కౌంటింగ్ విధులు పారదర్శకతతో జాగ్రత్తగా నిర్వహించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వచ్చేనెల 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు విధులను పారదర్శకతతో ఎలాంటి చిన్న పొరపాట్లకు ఆస్కారం లేకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు కౌంటింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంపూర్ణ శిక్షణ పొంది అవగాహన పెంచుకోవాలని కౌంటింగ్ సిబ్బందిని ఆదేశించారు. మిగతా 2లో


ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

# పాత కక్షలతో వ్యక్తి హత్య

**బేతంచెర్ల,మేజర్ న్యూస్ :** బేతంచర్ల మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో పాత కక్షలతో వ్యక్తిపై కట్టెలతో పిడిబాకి వేట కొడవలితో శనివారం రాత్రి ఘర్షణ జరిగిందని సీఐ ప్రియతమ రెడ్డి తెలిపారు.వివరాల మేరకు ఈ ఘర్షణలో హరి ప్రసాద్ (38) అనే వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా హరి ప్రసాద్, చికిత్స పొందుట కోలుకోలేక మృతి చెందాడు. మిగతా 2లో


హత్యకు గురైన హరి ప్రసాద్ (ఫైల్‌ఫోటో)

సూర్య



# కౌంటింగ్ విధులు పారదర్శకతతో జాగ్రత్తగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

నంద్యాల పార్లమెంట్‌తో పాటు ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, పోస్టల్ బ్యాలెట్‌లను లెక్కించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రతి కౌంటింగ్ కేంద్రంలో 14 టేబుల్స్, కౌంటింగ్ విధులు నిర్వహించేందుకు మొదటి ర్యాండమైజేషన్‌లో కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు. సమర్థవంతమైన కౌంటింగ్ విధుల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవాలన్నారు. కౌంటింగ్ హాల్‌లో ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ ఏవిధంగా నిర్వహించాలన్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కౌంటింగ్ సమయంలో రౌండ్ల వారి వివరాలను ఏజెంట్లకు వినపడేలా కౌంటింగ్ సిబ్బంది చదవాలని, మైక్రో అబ్జర్వర్లు కూడా సదరు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి పార్లమెంట్‌కు గ్రీన్ కవర్స్, అసెంబ్లీకి పింక్ కవర్స్ టేబుల్స్ మీద ఉంచడం జరుగుతుందన్నారు. మొదటి సదరు కవర్ ఎన్నికల కమిషన్ వారు ఇచ్చినదా కాదా బ్యాలెట్‌కు సంబంధించి గుర్తింపు చేసిన అధికారి సీల్, సంతకం, డిక్లరేషన్, సీరియల్ నెంబర్, ఓటర్ సంతకం ఉందా సీరియర్ నెంబర్ మ్యాచ్ అవుతుందా లేదా అని నిర్ధారణ చేసుకోవాలన్నారు. జూన్ 4వ తేదీ ఉదయం 5.30నిమిషాలకు జరిగే రెండో ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ కేంద్రాల్లో ఏ టేబులుకు ఏ సిబ్బంది కేటాయించ ద్దారనే విషయం తెలుస్తుందన్నారు. నంద్యాల అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాట్ యంత్రాల్లో కౌంటింగ్ ఏవిధంగా చేయాలో వివరించారు. ఓట్ల లెక్కింపు విధుల్లో సంపూర్ణ శిక్షణ పొంది ప్రతి అంశంపై స్పష్టత కలిగి ఉండాలన్నారు.

# గంటకో రేటు .. ఆ జంటలకే "సపరేటు"

(మొదటి పేజీ తరువాయి)



మంత్రాలయం ముఖ ద్వారం

చెప్పవచ్చు.. దీనికి కారణం ఏమిటి అంటే కరుణుడు చావుకు సవాలక్ష కారణాలు అన్నట్టు అన్ని కారణాలు ఏమి కనిపించడం లేదు..ఒకే ఒక్క మూలం పట్టుకొంటే సరిపోతుంది అన్నది మేధావుల భావన.. తుంగభద్ర తీరాన వెలసిన మహా పుణ్యధామంలో అక్రమార్కుల ఆగడాలు అధికం అవుతూ వస్తున్నాయి.. తండోప తండాలుగా స్వామివారి దర్శనానికి వస్తున్న భక్తులకు విడిది సౌకర్యాలు శ్రీ మఠం ఆధ్వర్యంలో చాలా భవంతులు ఉన్నప్పటికీ ఎందుకు కొరత ఏర్పడుతుందో ఇంతవరకు అర్థం కాని పరిస్థితి.. నెలసరి అద్దెలు మాదిరిగా రోజు సరి అద్దెలు అక్కడ చెల్లించాలి.. ఇక లోతుకు వెళ్లితే వసతి భవంతుల్లో గంటకో రేటు.. ఆ జంటలకు సపరేటు అనే కోణం వెలికి వస్తుంది.. కాలేజీ నుండి కాటేజీ వరకు చట్టాలను చుట్టాలు చేసుకొని పవిత్ర మంత్రాలయం ను అపవిత్రం చెయ్యడమే పనిగా కొందరు దారులు వేసుకొన్నారని ఆరోపణలు ఉన్నాయి.. గురుస్థానంలో ఇదేమి విడ్డూరం అని ముక్కున వేలేసు కోవడమే అక్కడి వాసుల పని.. మంత్రాలయం భక్తులకు వసతులు కరువై పోకడానికి అసలు కారణం కర్ణాటకలోని బళ్లారి.. రాయచూరు జిల్లా కేంద్రా లే కాకా కర్నూలు, ఎమ్మిగనూరు.. ఆదోని ప్రాంతాల్లో చదువుల కోసం వచ్చిన వారు అధికంగా జంట కట్టుకొని మంత్రాలయం లోని వసతి భవంతులకు చేరుకోవడం వల్లనే అద్దెల భారం భక్తుల పై పడుతుంది అన్నది ఇక్కడ వాసుల ప్రధాన చర్చ.. వేల సంఖ్యలో వున్న వసతి రూముల్లో డబ్బు ఆశ అధికమై యువతకే ప్రాధాన్యత ఇస్తూ గంట కాలక్షేపనికి అదే అద్దె వస్తుంది అందుకే ఇక్కడ లీజు ధరలు కూడా చెల్లించుకొనే పనిలో భవంతుల లీజు దారులు అడ్డ దారులకే మొగ్గు చూపుతున్నారు.. అందులో భాగంగానే గలీజు పనులకు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు మోసుకొంటున్నారు..ఇంతజరుగుతున్నా అధికారులకు కళ్ళున్నా కనిపించని విధంగా వ్యవహారం చేస్తున్నారని ముఖ్యంగా కన్నడ భక్తులు ఆవేదన చెందుతున్నారు.. శ్రీ మఠం పరిసర ప్రాంతాల్లో అసాంఘిక శక్తుల వ్యవహారం అధికమై పోవడం తోనే రాఘవేంద్ర స్వామి భక్తులు ఇబ్బందులకు గురి అవుతున్నామని వాపోతున్నారు. గంటకే అనుకొన్న రేటు వస్తుంటే.. రోజు వారి రేటుకు అద్దె రూములు ఎలా లభిస్తాయి అన్నది ఇక్కడ వేయి దాలర్ల ప్రశ్న.. ఇక్కడ శ్రీ మఠం వరకు అనేక మార్గు లకు దారులు వేసిన పెద్దలు పరిసర ప్రాంతం అంతా ఏమి జరుగుతుంది.. ఎందుకు జరుగుతుంది అనే కోణంలో ఆలోచించి మంత్రాలయం నవ నిర్మాణంలో దూసుకు పోతున్న సమయంలో ఇక్కడి పవిత్రతను కూడా దృష్టి లో ఉంచుకొని ముందుకు పోతే రానున్న రోజుల్లో శ్రీ మఠం పేరు ప్రాఖ్యాతలతో విరాజిల్లుతోంది అనే దానిలో అతిశయోక్తి లేదు.. దిన దినాభివృద్ధి చేదుతున్న కర్నూలు ఖిల్లా లోని ఏకైక పుణ్యధామం శ్రీమఠం రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తుల కోసం.. సదుపాయాల కల్పనలో మరింత ముందుకు పోతే బాగుంగుంది అని భక్తుల నమ్మకం.. వేలకు వేల రూపాయలు అద్దెలు దండుకొంటున్న వారిపై చర్యలు తీసుకొని ఆ సపరేట్లకు కళ్లెం వెయ్యాలని భక్తులు కోరుకొంటున్నారు.

# "డిసి" విధుల్లో ఎప్పుడు ఉంటారో..?

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఎప్పుడు ఉంటారో ..ఎప్పుడు ఉండరో అని కార్యాలయ సిబ్బంది చర్చించుకోవడం దీనికి నిదర్శనంగా కనిపిస్తుంది. వివరాల్లోకి వెళ్లితే.. నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలంలోని ఓంకారం క్షేత్రం 6బి గ్రేడ్. ఈ ఆలయం ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిలువు టద్దంగా నిలుస్తుంది. ఈ ఆలయం 6బి నుంచి ఏ హోదా వస్తుందని గ్రామస్తులు, భక్తులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కానీ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, ఆలయంలో ఉన్న సమస్యలతో ఆలయం ఉన్న గ్రేడ్‌ను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందేమోనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆలయం విషయానికి వస్తే గతంలో దర్శనం, ప్రత్యేక దర్శనం, అభిషేకం తదితర వాటితో ఆలయానికి ఏడాదికి సుమారుగా రూ.4 లక్షల ఆదాయం వస్తుండేది. 2020 డిసెంబరు ఆలయ పూజారులకు, ఆలయ పాలకమండలి చైర్మెన్‌కు మనస్పర్ధలు ఏర్పడి ఘర్షణ వాతావరణం నెలకొంది. అప్పటి నుంచి ఆలయంలో టిక్కెట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని అర్చకులు అడ్డుకున్నారని వాదన వినపడుతుంది. దర్శనం, ప్రత్యేక దర్శనం, అభిషేకం ద్వారా వచ్చే ఆదాయం ఇప్పుడు రావడం లేదని అంటున్నారు. కార్తీక మాసం, శివరాత్రి పర్వదినాల్లో మాత్రమే దర్శనం టిక్కెట్లు నిర్వహిస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఉన్నతాధికారులు ఆయా ఆలయాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంది. ఈ పరిస్థితి ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఉమ్మడి జిల్లాలోని ఆలయాల్లో ఇదే విధంగా జరిగితే ఆ ఆలయాలు తమ గ్రేడ్‌లు కోల్పోయే పరిస్థితి నెలకొంటుంది. డిప్యూటి కమీషనర్ ఇప్పటికైనా పరిపాలనపై దృష్టి సారించి ఆలయాల పరిరక్షణతో పాటు ఆలయ సమస్యలు, అభివృద్ధికి కృషి చేయాలని పలువురు భక్తులు, ప్రజలు కోరు తున్నారు. అలాగే సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమీషనర్ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు పలువురు భక్తులు పేర్కొన్నారు.

**నిర్లక్ష్యానికి నిదర్శనం..ఆలయ మాన్యంలో మట్టి రోడ్డు..:** రుద్రవరం మండలం శ్రీరంగాపురం గ్రామ పరిధిలో ఈశ్వర, ఆంజనేయ, రామస్వామి దేవాలయాలకు సర్వే నెంబరు 529/2 ఎల్‌పి నెంబరు 929లో సుమారు 3 ఎకరాల మాన్యం ఉంది. దాని పక్కనే మరొకరి భూమి ఉంది. తన భూమిలోకి వెళ్లేందుకు దేవాలయ భూమిలో మట్టి రోడ్డు వేశారు. దేవాదాయ శాఖ అధికారులు మాత్రం దీన్ని పట్టించుకోలేదు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పలువురు భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### నల్లమలలో ప్రారంభమైన

# వజ్రాల వేట

(మొదటి పేజీ తరువాయి)

నంద్యాల జిల్లాల నుండి ప్రజలు తరలివచ్చి వాగులలో, వంకలలో వజ్రాల వేటను కొనసాగి స్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా గాజులపల్లి సమీపంలోని కాలువలు సర్వ నరసింహస్వామి ఆలయం వద్దవున్న వాగుల వెంట మట్టిని తిరగతోడుతూ తమ అదృష్టాన్ని పరిశీలించుకుంటున్నారు. వజ్రాల మాట దేవుడెరుగు కానీ చిరు వ్యాపారుల పంట మాత్రం పంట పండుతోంది.

# పాత కక్షలతో వ్యక్తి హత్య

(మొదటి పేజీ తరువాయి)

మృతుడికి భార్య కల్పన,ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హత్య చేసిన వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, చిన్న మద్దయ్యల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రియతమ రెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, హత్య జరిగిన రుద్రవరం గ్రామానికి వెళ్లి హత్య చేసిన హంతకుల వివరాలు తెలుసుకొని గ్రామంలో దాడులు పునరావృతం కాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సిఐ ప్రియతమ్ రెడ్డి ఆదేశించారు. అలాగే గ్రామంలో ప్రజలు సంయమనం పాటించాలని అన్నారు. హత్య ఎందుకు జరిగిందన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# కౌంటింగ్ ఏజెంట్లు మొబైల్ ఫోన్లు తీసుకోరావద్దు

(మొదటి పేజీ తరువాయి)

డిపాజిట్ చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలో కౌంటింగ్ రోజున చేయాల్సిన పార్కింగ్, మొబైల్ డిపాజిట్ సెంటర్, ఫుడ్ కౌంటర్ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఈవీఎం యంత్రాలను భద్రపరచిన లైఫ్ సైన్స్ బ్లాక్, కౌంటింగ్ హాల్‌ను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ రోజున రాయలసీమ యూనివర్సిటీ మెయిన్ ఎంట్రన్స్ గేట్ నుంచి వెళ్లే వాహనాల వివరాలను మెయిన్ ఎంట్రన్ గేట్ వద్ద ఉండే సెక్యూరిటీ సిబ్బందికి అందజేయాలన్నారు. మెయిన్ ఎంట్రన్స్ గేటు నుంచి ఎంట్రీ అయ్యే అధికారిక వాహనాల పార్కింగ్‌కి, బాయ్స్ హాస్టల్ ఎంట్రన్స్ గేట్ నుంచి ఎంట్రీ అయ్యే వాహనాల పార్కింకు వేర్వేరుగా బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రిసెప్షన్ కౌంటర్లో ఏ విధంగా అయితే టేబుల్స్ ఏర్పాటు చేశారో అదే విధంగా ప్రతి నియోజకవర్గానికి 1000స్క్వేర్ ఫీట్ తగ్గకుండా 8అసెంబ్లీ నియోజకవర్గాలకు 8మొబైల్ డిపాజిట్ సెంటర్‌ను కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు వేర్వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. ఇంజనీరింగ్, లైఫ్‌సైన్స్, లైబ్రరీ బ్లాక్‌ల పక్కన మొబైల్ టాయిలెట్‌లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డేటా సెంటర్ వెనుక ఫుడ్‌కౌంటర్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి, ఏజెంట్లకు వేర్వేరుగా కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగబాబు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ వల్లా కళ్యాణి, డీఆర్‌వో మధుసూదన్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పిస్తే చర్యలు తప్పవు



నిర్వాహకులతో సమావేశం నిర్వహిస్తున్న పోలీసులు

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** పట్టణంలో అసాంఘిక శక్తులకు, అనుమానస్పద వ్యక్తులకు ఆశ్రయం కల్పిస్తే చర్యలు తప్పవని పట్టణ డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జీలు, ఫంక్షన్ హాల్‌లు, డార్మిటరీ, గెస్ట్‌హౌస్, మొదలగు వాటి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్‌ను దృష్టిలో ఉంచుకుని పట్టణంలో గొడవలు, అల్లర్లు జరుగకుండా ఉండేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా వీరందరికి అవగాహన కల్పించారు. అనుమానస్పద వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుంటామని తెలిపారు. ఇంటర్వ్యూలు, ఆసుపత్రులకు, అత్యవసరంగా వచ్చే వారికి మాత్రం ఆశ్రయం కల్పించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఇన్స్పెక్టర్లు దస్తగిరిబాబు, నరసింహులు, రాజారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు నవీన్, పోలీసులు పాల్గొన్నారు.

**జిల్లా పరిధిలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ :** నంద్యాల జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, నేర చరిత్ర కలిగిన వారికి ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆదివారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అవుకు, బనగానపల్లి, బేతంచెర్ల, మిడ్తూరు, నంద్యాల త్రీ టౌన్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జిల్లాలో నిర్వహించనున్న ఎన్నికల కౌంటింగ్‌ను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అల్లర్లు, గొడవలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండి సామరస్యంగా ఉండాలని అన్నారు. జిలా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని అన్నారు. అందరు శాంతియుతంగా మెలగాలని సూచించారు. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కురిసింది వాన..

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో ఆదివారం సాయంత్రం 6గంటల ప్రాంతంలో ఆకాశంలో దట్టమైన మేఘాలు భారీ ఉరుము ఉరుములు మెరుపులు తోకూడిన శబ్దాల వల్ల రాత్రి వరకు ఏకధాటిగా భారీ వర్షంకురువడంతో డ్రైనేజీలో ఉన్న మురుగు నీరుతో పాటు వర్షంనీరు రోడ్లపైకి చేరి రోడ్లన్నీ బురద మయంగా మారాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అలాగే మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంముందు పారిశుధ్యం లోపించిడం గ్రామంలోని వర్షంనీరు మురుగునీరు అక్కడికి చేరడంతో మరింత దుర్గంధంగా తయారైంది. అలాగే కంభళదిన్నె. చిన్నతుంబళం. కల్లుకుంట. ముచ్చిగేరి. తదితర గ్రామాలలో వర్షపు నీరు రోడ్ల పైకి చేరి బురద మయంగా మారింది. ఇప్పటికైనా అయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు. పంచాయతీ సర్పంచ్‌లు జోక్యం చేసుకుని మురుగు కాలువలో పేరుకుని పోయినపూడికతోపాటు చెత్త చెదారాన్ని తొలగించా లని అయాగ్రామాల ప్రజలు స్థానిక ఎంపిడిఓను కోరారు.

# నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేయాలి


మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నాణ్యమైన అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేయడంతో పాటు నకిలీ విత్తనాల విక్రయదారుల దోపిడి నుంచి రైతాంగాన్ని రక్షించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని రైతాంగానికి అవసరమైన, నాణ్యమైన అన్ని రకాల విత్తనాలను సబ్సిడికి రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయాలని కోరారు. అదే విధంగా నకిలీ విత్తనాలను విక్రయించే వారి లైసెన్స్ రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్‌లో వేరుశనగ, వరి విత్తనాలు, పచ్చిరొట్టె ఎరువులు, జీలిగలు, పిల్లిపెసర విత్తనాలను మాత్రమే సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని మిగిలిన ఏ విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామని చెప్పడం లేదని అన్నారు. గత సంవత్సరం కర్నూలు, నంద్యాల జిల్లాలో పత్తి, మొక్కజొన్న విత్తనాలు అత్యధికంగా నకిలీ విక్రయదారుల వల్ల రైతులు కొనుగోలు చేయడం ద్వారా తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కావున ప్రభుత్వమే అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను సబ్సిడీ ధరలకు రైతులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సహాయ కార్యదర్శి రామచంద్రుడు, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే ఎస్టీయూ ధ్యేయం



మాట్లాడుతున్న గోకారి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల సంక్షేమమే ఎస్టీయూ ధ్యేయమని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి అన్నారు. ఆదివారం నగరంలోని సలాంఖాన్ ఎస్టీయూ భవనంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్టీయూ రాష్ట్ర పూర్వపు ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, వెంకటేశ్వర్లు, బి.నాగరాజు, సుంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం స్వాతంత్రానికి పూర్వమే నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ఏర్పడిన సంఘమన్నారు. నేటికి 77వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. ఎన్నో విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన కోసం, పాత పెన్షన్ విధానం అమలు కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రమేష్, సుంకన్న, వెంకోబు, వీరన్నగౌడ్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## తైక్వాండో చిన్నారులకు పండ్లు పంపిణీ


పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రామాంజనేయులు తైక్వాండో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఆదివారం నగరంలోని కొండారెడ్డి బురుజు ఎదురుగా ఉన్న కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులోల విద్యార్థులు తైక్వాండో సాధన చేసి క్రీడాకారులు రాణించాలన్నారు. ఈ వేసవి సెలవుల్లో సెల్‌ఫోన్లను దూరంగా ఉండి, శారీరక శ్రమగల క్రీడలను అభ్యసించాలని కోరారు. తైక్వాండో శిక్షణ కేంద్రాలను రెండు నిర్వహిస్తున్నామని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 9849971256 నెంబరును సంప్రదించి తైక్వాండో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అందరూ కలిసికట్టుగా పనిచేసి బలోపేతం చేయాలి


మాట్లాడుతున్న పట్నం రాజేశ్వరి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** అందరూ కలిసి కట్టుగా శ్రమించి మహిళా ఐక్యవేదికను మరింత బలోపేతం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. ఆదివారం నగరంలోని ఐక్యవేదిక ప్రధాన కార్యాలయంలో మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో ఐక్య వేదిక కమిటీ నిర్మాణాలు చేపట్టాలన్నారు. మహిళ తన ఆత్మగౌరవం, హక్కుల కోసం నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు వ్యతిరేకంగా మహిళంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ, హుసేన్‌బీ, కటికె భాను, పెద్దక్క, ఆకుతోట పద్మావతి, దస్తగిరమ్మ, కాసీంబీ, షేకున్‌బీ, రేవతి, అమీనాబీ, ప్రభావతి, మరియమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## క్రైమ్ స్పాట్

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని కాల్వబుగ్గ స్టేజి దగ్గర కాల్వబుగ్గ గ్రామానికి చెందిన సంజమ్మ 70 సంవత్సరాలు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిందని ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

# ఇంట్లో చోరీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని 3వ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే.. లక్ష్మీనగర్‌లోని ఇండేన్ గ్యాస్‌లో పనిచేస్తున్న శ్రీనివాసులు అనే వ్యక్తి శనివారం రాత్రి ఇంటికి తాళం వేసి మిద్దెపై పడుకున్నారు. దీన్ని గమనించిన దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోని బీరువాలో ఉన్న రూ.లక్ష దోచుకెళ్లారని, తన కూతురు ఫీజు కట్టేందుకు దాచుకున్న డబ్బును దోచుకోవడంతో 3వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి సీసీ కెమెరాలను పరిశీలించగా ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి ఇంట్లో ఉన్న డబ్బును దోచుకెళ్లినట్లు గుర్తించారు. శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అనాథ శవానికి అంత్యక్రియలు


అనాథ శవానికి అంత్యక్రియలు చేసిన ద్రోణాచలం సేవా సమితి సభ్యులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** డోన్ రైల్వే ప్లాట్‌ఫాంపై రెండు రోజుల క్రితం అకస్మాత్తుగా రైలు కింద పడి గుర్తు తెలియని 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతి చెందిన సంగతి తెలిసిన విషయమే. అయితే ఆ అనాథ శవాన్ని తీసుకువెళ్ళడానికి ఎవ్వరు రాకపోవడం తో ద్రోణాచలం సేవా సమితి సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారి ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని హిందూ స్మశాన వాటిక నందు ఆదివారం అనాథ శవానికి అంత్యక్రియలు చేశారు. దీంతో ద్రోణచలం సేవా సమితి ఆధ్వర్యంలో 95వ అనాథ శవానికి అంత్యక్రియలు చేయడం జరిగిందని ద్రోణాచలం సేవా సమితి సభ్యులు పాదిఖానా రాజా, గురుస్వామిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టు మార్టం అసిస్టెంట్ మద్దిలేటి, జిఆర్‌పి పోలీసులు హెడ్ కానిస్టేబుల్ మధు, సుధాకర్, కానిస్టేబుల్ నరసింహులు పేర్కొన్నారు.

# భవన కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** భవన కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు బాలరాజు తెలిపారు. ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో భవన కార్మిక సంఘంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మన రాష్ట్రంలో కార్మికుల సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయడం లేదని అన్నారు. సంక్షేమం బోర్డు నిధులను వైసిపి ప్రభుత్వం తప్పు దారి పట్టించడంతో కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. భవన కార్మికు సంఘం నంద్యాల డివిజన్ అధ్యక్షులుగా అజీడ్, ఉపాధ్యక్షులుగా ఫరూక్ ఖాజా, ప్రధాన కార్యదర్శిగా షేక్ మాబాషా, మరో 13 మందిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి

# రాష్ట్రంలోనే తిరుగులేని మెజారిటీ

**చాగలమర్రి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గెలుపు తిరుగులేని మలుపుగా మారుతుంది. ఆళ్లగడ్డ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి భారీ మెజార్టీని సాధిస్తుందని రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి బోర్వెల్ కాంట్రాక్టర్ చుండూరు వెంకటరమణ జోష్యం చెప్పారు ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అందించారని అందువలనే రాష్ట్రంలో ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారని తెలిపారు ఇప్పటికే పలు సర్వేలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 151 కి పైబడి సీట్లు గెలుస్తారని పేర్కొనడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు పూర్తి విశ్వాసంతోభారీ సంఖ్యలో మహిళలు ఓట్లు వేశారని పేర్కొన్నారు ఎన్నికలవేళ ప్రతిపక్షాలు రాష్ట్రంలో ఎన్ని అవంత రాలు సృష్టించిన ప్రజలు పెద్ద ఎత్తున


మాట్లాడుతున్న వెంకటరమణ

ఓటింగ్లో పాల్గొన్నారు ఆళ్లగడ్డ తాలూకాలో గంగుల బిజేంద్రారెడ్డి మరొకమారు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలు పొందుతున్నారని అందుకు ఆయన తాలూ కాలో చేసిన అభివృద్ధి నిదర్శనం అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన గంగుల కుటుంబం పోరాడుతూ ప్రజల్లో మమేకమై ఉండడంవల్ల ప్రజలు గంగుల కుటుంబం వైపు మొగ్గు చూపారన్నారు తాలూకాలో ఎవరు ఎటువంటి నాయకులు ప్రజలు గమనిస్తున్నారని వారికి ఏ నాయకుడు బాగుంటాడో వారే నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ తాలూకాలో 6 మండలాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధిత్యం ప్రదర్శించబోతుందని తెలిపారు. గంగుల బిజేంద్రారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం మూడు తరాల్లో అభివృద్ధి జరిగిందంటే గంగుల కుటుంబీకుల పాలనలోనే జరిగిందన్నారు. ఇలాంటి కుటుంబంపై అర్థరహిత విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్ రెడ్డి, పగిడాల బాబు,అనిల్, రమణ, మద్దిలేటి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

సూర్య

సోమవారం | 27 మే 2024

ఘనంగా కళారాధన వేసవి శిక్షణ శిబిరాల

# ముగింపు ఉత్సవం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో గత 22 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం "కళా సాధన 20 24 "ముగింపు ఉత్సవం ఆదివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ ల నిర్వహణలో జరిగిన ఈ ముగింపు వేడుకలలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. శిక్షణ ఇచ్చిన కోచ్ లకు అతిధులు జ్ఞాపికలు బహుకరించారు. శిక్షణ పొందిన 400 బాలబాలికలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో కళా రంగ వైభవానికీ, చిన్నారులలో కళల పట్ల ఆసక్తి పెంచి ప్రోత్సహిస్తున్న కళారాధన సాంస్కృతిక సంస్థ సేవలు నంద్యాల చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. నెల రోజులపాటు పిల్లలకు ఉచితంగా వివిధ కళల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు. కళారాధన


జ్యోతి ప్రజ్వలన చేసి కళాశాల ముగింపు ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న రామకృష్ణారెడ్డి

అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ రవికిష్ణ, క్యాంపు కోఆర్డినేటర్ రంగనాథ్ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఇది 23వ సంవత్సరం అని ప్రతి ఏటా 300 నుండి 400 మంది బాలబాలికలకు 25 మంది శిక్షకులతో 20 రకాల అంశాలలో నెలరోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి


పాల్గొన్న ప్రేక్షకులు, శిక్షణ పొందిన బాలబాలికల తల్లిదండ్రులు

శిక్షణానంతరం వారితో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం చేస్తున్నామని, ఇవి పూర్తి ఉచితంగా చేస్తున్నామని వీటికి సహకరిస్తున్న నంద్యాల వైద్యులకు, పట్టణ ప్రముఖులకి ధన్యవాదాలు తెలిపారు. పిల్లలకు కళల పట్ల ఆసక్తిని పెంచడం అవసరమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒత్తిడి


శాస్త్రీయ నృత్య ప్రదర్శన చేస్తున్న శిక్షణ పొందిన బాలికలు

తట్టుకుని ప్రశాంతంగా, మానసిక ధైర్యంతో విజయాలు సాధించాలంటే కళలు,క్రీడల పట్ల ఆసక్తి కలిగి పాల్గొనడం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. సభానంతరం శిక్షణ పొందిన బాలబాలికలు ప్రదర్శించిన శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు, శాస్త్రీయ, ఆధునిక గానాలాపన, వాద్య సంగీతం, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కరాటే, తైక్వాండో ప్రదర్శనలు అహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళారాధన నిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్ , ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ,డాక్టర్ పనిల్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి సోమేశుల నాగరాజు, తెల్లరాదన సభ్యులు బాబురావు డిసిపి శర్మ,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం


బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** నంద్యాల పట్టణంలోని భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో కర్నూలు ఉమ్మడి జిల్లా పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో 10వ తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు 85 మంది విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా రూ.10 వేలు, రెండవ బహుమతిగా రూ.7500, మూడవ బహుమతిగా రూ.5 వేలు, ప్రోత్సాహక బహుమతిగా ప్రతి ఒక్క విద్యార్థికి రూ.2 వేలు, ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలీయ సంఘం అధ్యక్షులు భీమనపల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గత మూడేళ్లుగా దాతల సహకారంతో జిల్లా స్థాయిలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాబోయే కాలంలో ఇంత కంటే మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలీయ సంఘం ఉపాధ్యక్షులు నరసింహులు, రాయలసీమ ప్రాంత పద్మశాలీయ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, చెన్నా వెంకటేశ్వర్లు, భీమనపల్లె పురంధర్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలు ఉచిత వైద్య సేవలను

## సద్వినియోగం చేసుకోవడం సంతోషం

– చైర్మెన్ డా. పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి


మాట్లాడుతున్న డైరెక్టర్ షేక్షావలిరెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్న్యూస్ :** పేద ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని శ్రీ గురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్, విద్యా సంస్థల అధినేత చైర్మెన్ డా.పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ చిత 44వ మెగా వైద్య శిబిరం సంజామల మండలం మంగంపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ కోవెలకుంట్ల ప్రాంత ప్రజలందరికీ ఉచిత కార్పొరేట్ వైద్య శిబిరం మంగంపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. తన సొంత ఊరికి మేలు చేయాలన్న లక్ష్యంతో నంద్యాలలో స్థిరపడినా ఈ గ్రామ ప్రజలకు సేవ చేస్తున్నానని గుర్తు చేశారు. నంద్యాల, కర్నూలు పట్టణాలకు చెందిన అనుభవజ్ఞులైన డాక్టర్లతో వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులందరికి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో 1200 మంది రోగులు పాల్గొనగా ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెలా చివ రి ఆదివారం పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. విద్యా సంస్థల డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డిలు మాట్లాడుతూ అబ్బ జ్ఞాపకార్థం ట్రస్ట్ పేరున మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కోవెలకుంట్ల, సంజామల మండలం పరిసర ప్రాంతాల ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.


రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కురువ విద్యార్థిని, విద్యార్థులకు

## 88 ప్రోత్సాహక బహుమతులు


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్న్యూస్:** కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో 10వతరగతి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు 88మందికి ప్రోత్సహకాలు అందించారు. ఆదివారం నగరంలోని పెద్దపాడు రోడ్డులో గల భీరప్ప దేవాలయం ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కె.రంగస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మెమోంటోలు, సర్టిఫికెట్, నగదు బహుమతి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు కిష్టన్న, జిల్లా అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు, ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీపీఐ నాయకులు రామచంద్రయ్య, గుడిసె శివన్నలు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించేలా ఆలోచన విధానం ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, ప్రొఫెసర్, శాస్త్రవేత్తలు కావాలనే ఆలోచనలతో ముందుకు వెళ్లాలని, సమాజంలో మంచి పేరు, ప్రతిష్టలు తీసుకవచ్చి తమ కుటుంబం గౌరవం దక్కేలా విద్యార్థులు మెలగాలన్నారు. ఒకప్పటి గొర్రెల కాపరుల పిల్లలు నేడ ఉన్నత చదువులు ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి శంక్, పెద్దపాడు ధనుంజయ, బి.వెంకటేశ్వర్లు, ఉరుకుంద రాయలసీమ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రవికుమార్, రేమట సర్పంచ్ వెంకన్న, సహాయ కార్యదర్శి దేవేంద్ర, పాలసుంకన్న, బి.మల్లికార్జున, మహిళా సంఘం అధ్యక్షురాలు లీలమ్మ, నందిని, బి.రామక్రిష్ణ, పుల్లన్న, దివాకర్, హరిదాసు, బి.సి.తిరుపాలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెమిస్ షేక్

విద్యార్థుల్లో నైతిక విలువలు

## పెంపొందించాలి

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** జాతి నిర్మాణం కోసం విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించేందుకు స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా నిరంతరం శ్రమిస్తుందని ఎస్ఐఓ అధ్యక్షులు రెమిస్ షేక్ అన్నారు. ఆదివారం స్థానిక గోల్డెన్ ఫంక్షన్ హాల్లో విద్యార్థులతో ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. దేశ వ్యాప్త క్యాంపస్ పర్యటనలో భాగంగా ఆయన నంద్యాలకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎస్ఐఓ ఆవిర్భవించిన 42 ఏళ్ల కాలంలో ఎన్నో ఒడిదిడుకులు ఎదుర్కోవడం జరిగింద న్నారు. విద్యార్థులు ఉత్తమ స్థాయికి ఎదగాలని అన్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, వ్యాపార వేత్తలు, రాజకీయ నాయకులను సమాజానికి అందించాలని అన్నారు. ఈ సమావేశంలో అబులైస్, జమాన్, జాన్జాగో మహబూబ్బాషాతదితరులు పాల్గొన్నారు.

మొలగవల్లి పెద్దమ్మ బావిలో

## పారిశుధ్య పనులు చేయించిన సర్పంచ్

**ఆలూరు, మేజర్న్యూస్ :** ఆలూరు మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో దాదాపు 8 వేల జనాభా కు తాగునీరు అందిస్తున్న పెద్దమ్మ బావిలో చెత్త,చెదారం పేరుకుపోవడంతో గ్రామస్థుల విన్నపం మేరకు సర్పంచ్ మోహన్ రాజ్ పంచాయతీ సిబ్బందితో పాటు మరి కొంతమంది కూలీలను పంపి బావి చుట్టూ ఉన్న ముల్లకంచేతో పాటు పీచు,బురద,ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు.అలాగే ప్రతి వారం బ్లీచింగ్ పౌడర్ చల్లి బావిలో క్రిములు చేరకుండా శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.ఇటీవల వర్షాలు తక్కువ కావడంతో బావిలో నీటిమట్టం తగ్గుముఖం పట్టింది.గ్రామానికి 15 రోజులకు ఒకసారి తాగునీరు అధికారులు కోలాయిల ద్వారా సరఫరా చేస్తున్న మిగతా సమయాలలో గ్రామ ప్రజల దాహాన్ని తీర్చే ఒకే ఒక్కబావి పెద్దమ్మ బావి అని ప్రజలు తెలిపారు.గ్రామ ప్రజలకు తాగునీరు అందించే బావి ఇప్పటి కాలం వరకు ఉందంటే అది గ్రామప్రజలకు బావి పై ఉన్న శ్రద్ధ అని సర్పంచ్ మోహన్ రాజ్ తెలిపారు.జిల్లాలో ఎక్కడలేని విధంగా వర్షాలు కురిస్తే గ్రామానికి అంతా తాగునీరు అందించే దిగుదుబావి అని అయినా ప్రజలకు ఎటువంటి రోగాలు రాకుండా కాపాడుతున్న బావి అని ప్రజలు తెలిపారు.


మొలగవల్లి లో ప్రజలకు దాహం తీరుస్తున్న పెద్దమ్మ బావి

### ఎన్నికల ఫలితాలలో అల్లర్లు సృష్టిస్తే

# కఠిన చర్యలు : డిఎస్పీ



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** జూన్ 4న వెలువడే సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో ఆయా గ్రామాలలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని డోన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్ లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 4 వ తారీఖున సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువదున్నందున ఎలాంటి గొడవలకు గాని కక్ష లకు గాని పాల్పడిన యెడల చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో మండలంలో ఎలాంటి ఊరేగింపులు, డి.జె, ర్యాలీలు చేయరాదని 144 సెక్షన్ అమలులో వుంటుంది హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ .శివశంకర్ నాయక్ పోలీస్ సిబ్బంది తెలిపారు.

### ఆరోగ్యానికి, ఆత్మరక్షణకు

# కరాటే సాధన తప్పనిసరి : చంద్రశేఖర్



బెల్టులను అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఆరోగ్యానికి, ఆత్మరక్షణకు కరాటే సాధన తప్పనిసరి అని కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం నగరలలోని పెద్దమార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో యూనివర్సల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కరాటే, ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల రోగాలను దూరంగా చేస్తుందన్నారు. ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి, సాహసం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను చదువుతోపాటు వాళ్లకు నచ్చిన క్రీడల్లో రాణించాలని, దాని వల్ల గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుందన్నారు. అనంతరం క్రీడాకారులు కలర్, బ్లాక్ బెల్టులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవులు, సుధాకర్, కాంతి, మున్వర్ పాల్గొన్నారు.

# ఉద్యోగులు ప్రజలతో మమేకమై పనిచేయాలి

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవారధి లాంటి వారని, వారు ప్రజలతో మమేకమై పనిచేయాలని అప్పుడే ఉద్యోగులకు సమాజంలో గౌరవం ఉంటుందని ఎంప్లాయిస్ కో-ఆర్డినేషన్ జిల్లా కమిటీ అధ్యక్షుడు రత్నంఏసేపు అన్నారు. ఆదివారం నగరంలోని డీటీఎఫ్ కారాన్యలయంలో ఎంప్లాయిస్ కో-ఆర్డినేటర్ కమిటీ కర్నూలు జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం రత్నంఏసేపు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఈ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఉద్యోగులకు రావాల్సి వేలకోట్ల రూపాయల జీతభత్యాలు చెల్లించడం లేదన్నారు. తక్షణమే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉద్యోగ క్రాంతి మాస పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీటీఎఫ్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప, నంద్యాల జిలా అధ్యక్షుడు ఎంఎస్‌కె కిషోర్, జిల్లా కార్యదర్శి కరిముల్లాహుసేన్, కార్యవర్గ సభ్యులు కుళ్లాయప్ప, వేణు పాల్గొన్నారు.

### విద్యార్థులు జీవితంలో రాణించాలంటే

# ముందు చూపు ఉండాలి

### తెలుగు అధ్యాపకులు ఆంజనేయులు
### మొలగవల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు ఆంజనేయులు



భారతనాట్యంతో అలరించిన కాకా నవ్యశ్రీ

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు జీవితంలో రాణించాలంటే ముందు చూపుతో మెలగాలని రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో నిర్వహించిన 2000ః2001 బ్యాచ్ విద్యార్థులు నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో వారితో పాటు ఉపాధ్యాయులు సుధాకర్,బాలరాజు,రేఖా ఆడమ్,పార్వతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని అలాగే మీ పిల్లల భవిష్యత్తు కోసం కొంచెం నిధిని పొదుపు చేసుకోవాలని వారిని సెల్, టివిలకు దూరం గా ఉంచాలని అన్నారు. చాలా మంది మేము పాఠాలు నేర్పిన విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉండి ఉద్యోగాలు చేవారున్నారని కానీ కన్నతల్లి లాంటి జన్మభూమిని, పాఠశాలను మరవరాదని మీకు తోచిన సహాయం పాఠశాలకు కూడా అందించాలని అన్నారు. గతంలో పోన్ లు వుండేవి కావని ఇప్పుడు పోన్ లు ఉన్నాయని స్నేహితులు ఎప్పుడూ అందుబాటులో ఉండి ఒకరికొకరు సమాచారం,సహకారం అందించుకోవాలని అన్నారు. పేదవారు చదవడానికి సహకారం మిత్రులు అందించాలని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థి కాకా రమేష్ కూతురు నవ్యశ్రీ భరతనాట్యం తో అధ్యపకులను,విద్యార్థులను అలరించింది. కార్యక్రమం ముగింపులో అధ్యాపకులను విద్యార్థులు పూలమాల వేసి బహుమతులతో సత్కరించారు. అలాగే మాజీ సర్పంచ్ రంగస్వామి, విద్యాకమిటి చైర్మన్ రామాంజినేయులును కూడా విద్యార్థులు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు షఫీ, సుధాకర్, సాయి, సోము యాదవ్, రాధిక, యశోద, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



గురువులతో 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

# కార్గిల్ యుద్ధంలో భారత సైనికుల సాహసం అనిర్వచనీయం

### - శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు



శ్రీసుభుదేంద్రతీర్థులతో 'శ్రధా సుమన్ కార్గిల్ కలాష్' యాత్రీకులు

**మంత్రాలయం, మేజరున్యూస్ :** 'కార్గిల్ విజయ్ దివస్' 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సిటిజన్ సొసైటీ ఆఫ్ ఇండియా, బెంగళూరు, 'శ్రధా సుమన్ కార్గిల్ కలాష్' యాత్రను నిర్వహించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా కార్గిల్ యుద్ధంలో పనిచేసి పదవీ విరమణ పొందిన వీరసైనికులు మంత్రాలయాన్ని సందర్శించారు. శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు శ్రీమఠం దగ్గర ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు అమ్మవారిని సత్కరించారు. నంద్యాల నుంచి దివంగత మాజీ నాయక్ హన్సర్ హుస్సేన్ షేక్ భార్య ప్రవీణ్ భాను, ఇతర విశ్రాంత సిబ్బంది వారివారి కథల ద్వారా కదిలి వారి ఆర్థిక కష్టాల గురించి తెలుసుకొన్న శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వారి సమస్యలను గౌరవనీయులైన భారత ప్రధాన మంత్రి శ్రీనేంద్రమోదీ, రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళేందుకు అవసరమైన సహాయాన్ని కోరేందుకు తన మద్దత్తును వారికి హామీనిచ్చారు. పీఠాధిపతులు తన అనుగ్రహ సందేశంలో పీఠాధిపతులు కార్గిల్ యుద్ధం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. యుద్ధంలో పోరాడిన భారత సైనికుల ధైర్యాన్ని ,వారి అంకితభావాన్ని కొనియాడారు. మన సాయుధ బలగాలు చేసిన అపారమైన త్యాగాలను ప్రతి ఒక్కరికీ గుర్తుచేస్తూ ఆయన సందేశం లోతుగా ప్రతిధ్వనించింది. పీఠాధిపతులు కూడా సహాయ శిభిరాలు, ఉదార విరాళాల సంస్థను గుర్తు చేసుకొన్నారు.

### యుకాన్ ప్లాజాలో పెరిగిపోతున్న

# రౌడీయిజం

- దాడికి గుర్రైన బాధితుల ఫిర్యాదును తీసుకోని పోలీసులు
- న్యాయం చేయాలంటూ బాధితుడి ఆవేదన



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరం,కొత్తబస్టాండ్ యుకాన్ ప్లాజాలో కొంతకాలంగా ప్రైవేట్ వ్యక్తుల రౌడీయిజం పెరిగిపోతోందని,వారి ఆగడాలను ప్రశ్నించే దుకాణాల యజమానులపై దాడులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితుడు కపట్రాల శివ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన తన ఆవేదన వ్యక్తం చేశాడు. యుకాన్ ప్లాజాలో తాను ఒక గది అద్దెకు తీసుకోని గత సంవత్సరం అక్టోబర్ నెలలో పాత ద్విచక్ర వాహనాలు షోరూం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదే షాపింగ్ కాంప్లెక్స్ నందు సత్యనారాయణ రెడ్డి అనే వ్యక్తి సత్య మొబైల్ షాపు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. యుకాన్ ప్లాజాలో వ్యాపారులందరిని బెదిరింపులకు పాల్పడుతూ అజమాయిషీ చేస్తున్నాడని అన్నారు. షాప్ యజమానులు అద్దె చెల్లించాలన్న, తీసుకోవాలన్నా,వ్యాపారాలు నడుపుకోవాలన్నా తనను సంప్రదించాలని,నెల నెల దౌర్జన్యంగా తోచిన విధంగా వ్యాపారుల నుండి డబ్బులు వసూలు చేస్తూ రౌడీయిజం చేస్తున్నాడని చెప్పారు. ఇదే విషయంలో తనను తన అజమాయిషీలో ఉండాలని బెదిరించినట్లు ఆవేదన చెందారు. అందుకు తాను అంగీకరించకపోవడంతో తనపై,తన మిత్రుడు మల్లికార్జునపై దౌర్జన్యం చేసి ఈ నెల 24వ తేదీన తెల్లవారుఝామున,గం 1-30 గంటలకు తన షాపుపై పెట్రోల్ వేసి నిప్పు పెట్టడం జరిగింది. అంతేకాకుండా షాపు తాళాలు పగులకొట్టినట్లు చెప్పాడు. దౌర్జన్యం చేయడమే కాక తనపై తప్పుడు కేసు నమోదు చేసి వేదిస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయంను నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పోలీసులకు విన్నవించిన ఎస్సై మోహన్ కిషోర్ రెడ్డి తనపై దౌర్జన్యం చేసిన సత్యనారాయణ రెడ్డికి వత్తాసు పలకడం బాధాకరం అన్నారు. కావున ఈ ఘటనలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, పూర్తి విచారణ చేపట్టాలని కోరారు. అంతేకాకుండా యుకాన్ ప్లాజాలో సత్యనారాయణ రెడ్డి ఆగడాలపై ప్రత్యేక విచారణ జరిపి అతని ఆగడాలను అరికట్టి తమకు న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.



APPSC
TSPSC
పరీక్షల ప్రత్యేకం

# ఎదురుచూపులు వీడి.. ఎగ్జాంకి ప్రిపేర్ కండి..!

**ఎర్రటి ఎండాకాలం. సూరీడు నడినెత్తికి రాకముందే నడివీధులు నిప్పులు చెరుగుతున్నాయి. మధ్యలో అప్పుడప్పుడూ పలకరించి వెళ్ళే వేసవి మామిడి చిరుజల్లులు (మాంగో షవర్స్) (మొన్న ఎ.పి.పి.ఎస్.సి. గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో ఈ ప్రశ్న వచ్చింది) సరే, లోకంలో పాపం పెరిగినప్పటికినీ సృష్టిధర్మం ప్రకారం వానలు కురవవలసిందే. కాకపోతే ఎల్‌నినో ప్రభావం వల్ల సమయానికి ఋతుపవనాలు రాక రైతన్నలు, చెట్టూ, చేమా, పిట్ట పిచ్చుక, పశువులు వాన కొరకు ఎదురు చూస్తున్నాయి.**

ఇప్పుడు మనం చెప్పుకున్నవారు ఒక్కరే వానలకు ఎదురు చూడడం లేదు. ఇంకా చాతపక్షులు అని ఉంటాయి. అవి ఎంత దప్పికగా ఉన్నా కరిమబ్బుని పొడిచి పొడిచి నీళ్ళు తాగుతాయే తప్ప మరే ఇతర నీళ్ళు ముట్టుకోవు. అందుకనే మనందరికన్నా ఎక్కువగా వాన నీళ్ళ కొరకు చాతపక్షులు ఎదురు చూస్తుంటాయి. అవి ఎంగిలి పడిన తరువాతే మనకు వర్షం కురుస్తుంది.

**నిరంతరం ఎదురుచూపులే....**

నిజానికి మనిషి బ్రతుకు కూడా నిరంతరం ఎదురుచూపులే. పోటీ పరీక్షలు రాసే విద్యార్థులు ఐదేళ్ళు నోటిఫికేషన్‌ల కొరకు ఎదురుచూడాల్సి వచ్చింది. కష్టపడి ప్రిలిమ్స్‌ని గట్టెక్కించారు. తెలంగాణా రాష్ట్రంలో అయితే గ్రూప్-2, గ్రూప్-1 పరీక్షలు రాయడానికి ఉద్యోగార్థులు ఇంకా ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

**విలువైన కాలాన్ని హరిద్దామా...?**

ఇక, ఆంధ్రప్రదేశ్‌లో అయితే కొంతమంది ఉద్యోగార్థులు ప్రిపరేషన్ సరిగ్గా చేయడం లేదు. ఎన్నికల ఫలితాల కొరకు ఎదురుచూస్తున్నారు. ఆ ఆలోచనలతో చదువుని పక్కన పెట్టేశారు. ఎన్నికల ఫలితాలూ వస్తాయి, నాయకులూ వస్తారు, పాలకులూ అవుతారు. అది అలా జరిగిపోతుంది. కానీ మనం ఈ మధ్య ఎదురుచూపులలో పడి విలువైన కాలాన్ని హరిద్దామా?

ప్రజాస్వామ్యంలో అందం ఏంటంటే, ఓటు వేసిన వారందరికీ తెలుసును తాము ఎవరికి ఓటు వేశామో! కానీ మళ్ళీ అందరూ కలిసి ఎవరు గెలుస్తారా అని ఎదురు చూస్తుంటారు. జరగవలసింది జరగక మానదు, ఫలితాలు అనే సినిమా కోసం ఇప్పటినుండి ఉన్న పనులు మానేసి ప్రేక్షకులు వీక్షకులు అవుతామంటే కుదరదుగదండి. జనాలు ఎదురుచూస్తారులేండి... కానీ పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే మనం ప్రిపేర్ కావాలిగదండి! ఒకసారి ఆలోచించండి.. ముందు మీరు చదవాలి.

**పరీక్ష వాయిదా పడుతుందా...?**

మళ్ళీ మనవాళ్ళు మరొకటి మొదలేశారు. ఎ.పి.పి. ఎస్.సి. గ్రూప్-2 మెయిన్స్ వాయిదా పడదా? అని. దీనికి ఎదురుచూపులే కావడం విశేషం. ఒకటి నిజం అవుతుందేమో? ప్రభుత్వం మారితే పరీక్ష కొద్దో గొప్పో వాయిదా పడవచ్చు. లేకపోతే జులై 28 ఖాయంగా జరగవచ్చు. కనుక ఎలక్షన్‌ల ఫలితాల కొరకు ఎదురు చూసి, పరీక్ష వాయిదా కొరకు ఎదురు చూస్తే జీవితం మొత్తం ఎదురు చూడవలసి వస్తుంది. అసలు పోటీ పరీక్షల్లో ఎదురుచూపులు వద్దు. ఏ రోజుకారోజు చదివి తీరవలసిందే.

జీవితంలో మనకు అత్యంత ముఖ్యమయిన వ్యక్తి కొరకు లేదా సంఘటన కొరకు ఎదురు చూస్తే తప్పు లేదు. ఆ వ్యక్తి వల్లనో లేదా ఆ సంఘటన వల్లనో మన మనసు సంతోషపడవచ్చు. అంతేకాదు ఇన్నాళ్ళు ఎదురు చూసాం, అమ్మయ్య ఇప్పటికి మనం అనుకున్నది జరిగింది అని ఆనందించవచ్చు. కానీ ఈ మొత్తం జర్నీలో మనం ఎంత ఆనందంగా ఉన్నామా లేదా అన్నది చాలా ముఖ్యం.

**సందేహాలు**



పోటీపరీక్షలకి ప్రిపేరయ్యే మీకు వందల సందేహాలు ఉంటాయి. ఈ సందేహాలతో జర్నీ చేస్తూనే, మరోపక్క ప్రిపేర్ అవుతుంటారు. ఆ సందేహాలలో అసలు జాబ్ వస్తుందా? అనేది మొదటి సందేహం. పేపర్ తేలికగా వస్తుందా? కఠినాతి కఠినంగా వస్తుందా? మరో సందేహం. పరీక్ష రద్దు అవుతుందా? ఇంకో సందేహం. పరీక్ష వాయిదానా? వేరొక సందేహం. ఈ సందేహాలను మూట కట్టి, అదిమిపట్టి, తొక్కినారతీసి, ఒకపక్కన పడేసి, సూటిగా సబ్జెక్టు ప్రిపరేషన్ చేయాలి. ఎవరయితే ఇలా చేయగలరో వారే విజేతలు అవుతారు.

**సందేహాలకి సమాధానం**

మీ సందేహాలకి నేను ఇపుడే సమాధానం చెపుతాను చూడండి.

**(1) అసలు జాబ్ వస్తుందా?**

- మీరు బాగా కష్టపడి లోతుగా చదివితే జాబ్ వచ్చి తీరుతుంది.

**2) పేపర్ కఠినంగా వస్తుందా? లేదా సులువుగానా**

- దానికి నా జవాబు మీరు, నేనూ దానికి జవాబు చెప్పలేం.కానీ విషయం (సబ్జెక్ట్)లోతుగా చదివినపుడు పేపర్ ఎలా ఉన్నా బాగా రాస్తారు.

**(3) పరీక్ష రద్దవుతుందా?**

- నా జవాబు - కాదు, రద్దు కాదు. రద్దు అనే సందేహం మీలో ప్రవేశిస్తే అసలు మీరు ప్రిపేరేషన్‌ని మానసికంగా సరిగ్గా చేయలేరు.

**(4) పరీక్ష వాయిదా పడుతుందా?**

- దీనికి ఇంతకుమునుపే జవాబు చెప్పుకున్నాం. కనుక సందేహాలు వీడి గట్టిగా మోత మోగిపోయేటట్లు చదవండి.

**అసలు పోటీ తక్కువే...**

సార్! ఉద్యోగాలు ఉన్నవే వేయి కదా! రాస్తుంది 90 వేల మందికి పైబడి కదా! మరెలాగ సారూ? అని మీరు అనవచ్చు. 90వేలమంది అనే అంకె మీకు పెద్దగా అనిపించవచ్చు. కానీ, ఇందులో గట్టిగా పోటీ ఇచ్చేవారు తొమ్మిది వేలమంది కూడా ఉండట్లేదు. అదీ కూడా ఒక్కో మార్కు తేడాతోనే జాబ్ కోల్పోతాం కనుక మీరు ఎంతగానో ఎదురుచూసిన గ్రూప్-2 మెయిన్స్ అయితే జరగబోతోంది. అలానే తెలంగాణలో గ్రూప్-2, గ్రూప్-1లు జరగబోతున్నాయి. సిద్ధంగా ఉండండి. ఎదురు చూడకండి. చదవండి.

బుద్ధుడన్నట్లు 'ఈ లోకంలో మనుషులు ఎల్లపుడూ ఏదోఒక దానికోసం ఎదురుచూస్తూనే ఉంటారు. అంటే కోరికలతో సతమత మవుతుంటారు' 'ఒకవేళ ఏవైనా ఎదురుచూపులు నెరవేరకపోతే ఆశ్చర్యపోవద్దు. దానినే మనం జీవితం అంటాం'. కానీ మనకు బతకడానికి వంద ఆప్షన్స్ ఉంటాయి. లోకంలో అందరూ ఏదో ఒక ఆప్షన్‌ని ఎంచుకొని బ్రతికేస్తున్నారు. కానీ అవకాశం ఉన్నపుడు మాత్రం అనుకున్న ఆప్షన్ కొరకు, సాధించే వరకు నిద్రపోవద్దు. ఇదెలాంటిదంటే 'ఈ ప్రపంచంలో నూటికి నూరుపాళ్ళు ఎవరినీ ఇష్టపడలేము. కానీ నచ్చిన విషయాన్ని పంచుకొని, నచ్చని విషయాన్ని తెంచుకొని ముందు కు పోవలసిందే! మనుషులుగా జన్మించాము కదా!'



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

### ఇక్ష్వాకుల కాలంలో 'శ్రీ'లు ఎవరు? ఏమి చేసారు?

**1.శాంతిశ్రీ:** ఈమె వీరపురుషదత్తుడి మేనత్త. శ్రీశాంతమాలుడి సోదరి. ఈవిడ కుమార్తె శాంతిశ్రీని వీరపురుషదత్త వివాహం చేసుకున్నాడు. మేనత్తల కుమార్తెలను వివాహం చేసుకొనే ఆచారం ఈ వివాహంతోనే తెలుగునాట ప్రారంభమైంది.

**2.హార్మ్యశ్రీ:** వీరపురుషదత్తుడి మరో మేనత్త. ఈమె కుమార్తెలను కూడా వీరపురుషదత్త పెండ్లి చేసుకున్నాడు.

**3.చటిశ్రీ-బాపిశ్రీ:** వీరిరువురిని వీరపురుషదత్త పెండ్లి చేసుకున్నాడు. వీరిరువురు హార్మ్యశ్రీ కుమార్తెలు.

**4.అటవిశాంతిశ్రీ:** ఈమె వీరపురుషదత్తుడి సోదరి. ఈమె నాగార్జునకొండ వద్ద పారావతా విహారాన్ని పునరుద్ధరించింది.

**5.కొండబలిశ్రీ:** వీరపురుషదత్తుడి కుమార్తె. ఈమె మహిషాశకులు అనే బౌద్ధశాఖ బిక్షువులకి నాగార్జునకొండవద్ద బౌద్ధ విహారం నిర్మించింది.

**6.బోధిశ్రీ:** ప్రాచీన తెలుగునాట మొట్టమొదటి బౌద్ధ బిక్షుణి. ఇక్ష్వాకుల భాండాగారికుడు బోధిశర్మకి మేనకోడలు. రేవంతుడనే అమరావతి వ్యాపారవేత్త బిడ్డ. ఈమె యవ్వన ప్రాయంలోనే బౌద్ధాన్ని పుచ్చుకొని బౌద్ధమతాభివృద్ధికి నాగార్జునకొండ వద్ద సింహళి బౌద్ధ విహారం నిర్మించారు. అనేక దానధర్మాలు చేసారు.

**7.ఎలిశ్రీ:** ఎహుబల శాంతమాలుడి మనవడు మరియు సేనాని ఎలిశ్రీ. ఇతను ఎహుబల శాంతమా లుడి 11వ రాజ్యపాలనాకాలంలో విజయపురి వద్ద సర్వదేవాధి దేవాలయం నిర్మించాడు. అంతేకాదు, ఏలేశ్వరం గట్టు అనే పట్టణాన్ని నల్లగొండ జిల్లా చందంపేట మండలంలోని కృష్ణానది దీవిలో ఈపట్టణం నిర్మించాడు. కానీ నాగార్జునసాగర్ నీళ్ళల్లో ఈ పట్టణం కలిసిపోయింది. అయితే ప్రస్తుతం ఎలిశ్రీ కట్టిన ఏలేశ్వరంలో కాత్యాయనీ సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయం పూజలందుకుంటున్నది.

**8. నొదుకశ్రీ:** ఇక్ష్వాకులలో చివరిరాజు రుద్రపురుషదత్తుడు. (2018 గ్రూప్-2లో ఇది అడిగారు) ఇతని కాలంలోని సేనాని పేరు నొదుక శ్రీ. ఇతను గుంటూరు జిల్లాలోని నాగులాపురంలో ఉన్న హలంపురస్వామికి భూదానం చేసాడు.ఈ పరంగా నొదుకశ్రీ పేరు గాంచెను. ఈ భూ దానాన్ని ఇతను తనరాజు రుద్రపురుషదత్తుడి నాలుగవ పాలనా సంవత్సరాన చేయడం జరిగింది.

## సదస్సులు-సమావేశాలు

- కామన్‌వెల్త్ న్యాయవిద్యాసంస్థ కామన్వెల్త్ అటార్నీలు సొలిసిటర్ జనరల్స్ సదస్సు 2024 జనవరి 3న న్యూఢిల్లీలో జరిగింది.
- 2024 జనవరి 26న జైపూర్‌లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో ప్రధాని మోడీ చర్చలు జరిపారు. అంతరిక్ష, రక్షణ రంగాలలో పరస్పర సహకారంపై ఒప్పందాలు చేసుకున్నారు. 2026ను భారత్-ఫ్రాన్స్ సంయుక్తంగా ఆవిష్కరణల సంవత్సరంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- ఉగాండా రాజధాని కంపాలాలో అలీనోద్యమ సదస్సు జరిగింది. కంపాలా సదస్సులో భారత-మాల్దీవుల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాల్దీవుల మంత్రి మూసా జమీర్ పాల్గొన్నారు.
- స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో 54వ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు జరిగింది. ఈ వేదిక ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- ఏషియన్ మెడిటెక్ ఇన్నోవేషన్ సదస్సును 2024లో హైదరాబాద్‌లో నిర్వహించారు.
- పదవ వైబ్రెంట్ సదస్సు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 2024 జనవరి 10న నిర్వహించారు. దీనిలో ప్రధాని మోడీతో పాటు యూఏఈ అధ్యక్షుడు షేక్. మహ్మద్ బీన్ జయీద్ అల్ సహ్యాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
- చిత్తడినేలలు- జీవవైవిద్యం పై అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థలో జరిగింది.
- రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు రాజమహేంద్రవరంలో జరిగాయి.
- జనవరి 5-7వరకు అంతర్జాతీయ న్యూరోసైన్స్ సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించారు.
- 21వ బయో ఏషియా సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించారు.నోబెల్ బహుమతి గ్రహీత గ్రెగ్ సెమెంజాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.
- కాన్‌స్టిట్యూషన్ & నేషనల్ యూనిట్ 2024 సదస్సును బెంగుళూరులో నిర్వహించారు.
- జి-20 శిఖరాగ్ర సదస్సు బ్రెజిల్‌లోని రియో డి జెనిరోలో జరిగింది.
- నదుల అనుసంధానంపై టాస్క్ ఫోర్స్ కమిటీ ఏప్రిల్ 19న న్యూఢిల్లీలో జరిగింది.
- ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశం న్యూయార్క్‌లో మార్చి 10న జరిగింది.
- నాలుగవ షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు మార్చ్ 19న న్యూఢిల్లీలో నిర్వహించారు.
- సూడాన్ కోసం అంతర్జాతీయ మానవత్వ సదస్సు ఏప్రిల్ 15న పారిస్‌లో నిర్వహించారు.
- వాతావరణ మార్పులపై నిర్వహించిన మేఘయాన్-24 సదస్సు మార్చి 28న కొచ్చిలోని సదరన్ నావెల్ కమాండ్‌లో జరిగింది.
- మొదటి భారత స్టీమ్ బాయిలర్ ఎక్స్‌పో 2024 గౌహతిలో మార్చి 7న జరిగింది.
- జియో పాలిటిక్స్, జియో ఎకనామిక్స్‌కు సంబంధించిన 9వ రైసినా డైలాగ్ న్యూఢిల్లీలో నిర్వహించారు. దీని ఇతివృత్తం చతురంగః కానిఫ్లిక్ట్, కాంటెస్ట్, కో-ఆపరేట్, క్రియేట్
- ఏడవ హిందూ మహాసముద్రాల సదస్సు ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో నిర్వహించారు.
- కామన్‌వెల్త్ లీగల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ (సిఎల్ఇఏ) - కామన్‌వెల్త్ అటార్నీస్ & సొలిసిటర్ జనరల్స్ కాన్ఫరెన్స్-న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్
- వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఇఎఫ్) 54వ సదస్సు జనవరి 05-19 దావోస్‌లో నిర్వహించారు.
- యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 46వ వార్షిక సమావేశం 2024 జులై 21-31 వరకు న్యూఢిల్లీలో నిర్వహిస్తారు.
- 2024 ప్రపంచ ప్రభుత్వాల సమావేశం- దుబాయ్ దీని ఇతివృత్తం భవిష్యత్ ప్రభుత్వాల నిర్మితి.
- 67వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్ -లక్నో
- ఇండస్‌ఫుడ్ 2024 సమావేశం -గ్రేటర్ నోయిడా
- ఇంటర్నేషనల్ పర్పుల్ ఫెస్ట్ జనవరి 8-10 -గోవా.
- 58వ అఖిల భారత డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సదస్సు జనవరి 5-7వరకు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగింది.
- యూత్ ఫర్ ఉన్నతి & వికాస్ విత్ ఏఐ సదస్సు న్యూఢిల్లీలో భారత్ మండపంలో నిర్వహించారు.

# అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ప్రముఖులు



ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్: ఆళ్లగడ్డ మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారం రాష్ట్ర జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు పొన్నూరు నియోజవర్గ ఇన్ చార్జి వడ్రాణం మార్కండేయ బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు, జనసేన గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్నయ్య తదితరులు దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు, అర్చకులు సాధరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయబాబు మాట్లాడుతూ, స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థుల దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సిఎం అవుతారని, జన సేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఏర్పాటు చేసి కీలక బాధ్యతలు చేపడతారని చెప్పారు. కూటమి అభ్యర్థుల ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. వైసీపీ హయాంలో రాష్ట్రం అన్ని విధాల వెనకబడి ఉందని, అప్పుల పాలు అయ్యిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా కూటమి పార్టీలకే ఉందని చెప్పారు. వారి వెంట టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవ రాయుడు,హరి ఓం,గూడూరు సంతోష్, మునయ్య ఇతరులు ఉన్నారు..

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో శివశక్తి గ్రూప్ సాధన నేత జివి ఆంజనేయులు కుటుంబం

ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ : శివశక్తి (గ్రూప్) అధినేత ఉమ్మడి గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, జి వి.ఆంజనేయులు కుటుంబ సభ్యులతో పాటు సంస్థ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు ఆదివారం శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని కళ్యాణకార్యక్రమంలోపాల్గొన్నారు.వారికి వేద పండితులు స్వామివారి ప్రసాదం, ఆశీర్వచనం అందజేశారు. అనంతరం నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఫోక్ పర్సన్ చల్లా నాగరాజు దంపతులు వారికి నవ నరసింహ స్వామి చిత్రపటం జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ రాజశేఖర్ బాబు, ఉద్యోగులు మోహన్ కుమార్, చంద్రమోహన్, అహోబిలం టిడిపి నాయకులు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# పురాతన కుటుంబ వ్యవస్థ కూలనుందా..?

**-అధ్యయనాలు ఔననే చెబుతున్నాయి**

మంత్రాలయం,మేజరున్యూస్: పురాతన కుటుంబ వ్యవస్థ కూలనుందా..? అధ్యయనాలు ఔననే చెబుతున్నాయి. అందుకు కారణాలు అతితెలివి, గర్వం, డబ్బుందన్న అహంకారం. చిన్న తప్పులను కూడా భరించలేని అసహనం. ఓర్పు లేకపోవటం. పెద్దలు, పిల్లలు కూర్చొని మనస్ఫూర్తిగా మాట్లాడు కోలేకపోవటం. ఎక్కువ సమయం టీవీ, ఫోన్లు, ఇతర నెట్ప్రోగ్రాములలో మునిగిపోవడం(ఎక్కడో సినిమా హీరో, హీరోయిన్లు ఏం తిన్నారో, ఏం చేస్తున్నారో చెప్పగలరు కానీ ఇట్లో అమ్మానాన్నలు ఏం తిన్నారో, వాళ్ళు ఏం చేస్తున్నారో తెలియదు. చిన్న విషయాలకు అలిగి సొంతవారితో కూడా దూరంగా ఉండటం, ఎవరో ఒకరి నోటి దురుసుతనం, కోపం వల్ల కుటుంబమంతా చెదిరిపోవటం. భార్యాభర్తలు తరచూ గొడవలు పడుతుండటంతో పిల్లలకు పెళ్ళి అంటే భయం కలుగుతుంది. పెళ్ళి వద్దనే స్థితికి వచ్చేశారు. మనిషికి మరో మనిషి అంటే గిట్టనితనం, పెత్తనం కోసం పోరాటం. ఒంటరితనం ఇష్టపడుతున్నారు. మధ్యవర్తిత్వం నడిపేవారులేరు. ఎవరి ఇష్టానికి వారంటున్నారు. మంచి చెప్పినా నచ్చడంలేదు. కుటుంబ నిర్వహణ అనేది గొప్పకళ. అది తెలియకపోవటం మరోకారణం. మానవ సంబంధాలు, సున్నితత్వం మరచిపోయి మొరటు వ్యవహారం వచ్చేసింది. భార్యాభర్తలు కలిసి కుటుంబాన్ని నడపడం మరిచిపోయారు. నేను..నేనే..నేను చె బితే చేయాలి అనే ధోరణి ప్రబలి పోయింది. సోషల్ మీడియాలో జరిగిందే నిజమనే ధోరణి.ఇంట్లో జరిగేది ఒక డ్రామా అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఎవరైనా బంధువులు లేదా స్నేహితులు మరణిస్తే ఆకర్షణీయమైన మెసేజ్ పెట్టేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇళ్ళకు వెళ్ళి పలకరించడం లేదు. ఎవరైనా బంధువులు మరణిస్తే మోయటానికి కూడా నలుగురు వచ్చే పరిస్థితి లేదు. ప్రజలంతా ఎవరికివారే అన్నట్టు..నిర్లిప్తంగా ఉండిపోతున్నారు. ఇళ్ళ పక్కనే గొడవలు అవుతున్నా చూస్తే వెళ్ళుతున్నారేతప్ప ఆపై ప్రయత్నం చేయని పరిస్థితి. ఇదే పద్దతి కొనసాగితే అతి త్వరలో కుటుంబ వ్యవస్థేకాదు, అసలు మానవ సంబంధాలు కూడా తెగిపోతాయనటం అతిశయోక్తి కాదేమో మరి...!

# యాత్రీకులతో కిటకిటలాడుతున్న మంత్రాలయం

**-కిక్కిరిసిన వాహనాలతో 167 నేషనల్ హైవేపై ట్రాఫిక్‌జామ్**

మంత్రాలయంమేజరున్యూస్: మంత్రాలయ పుణ్యక్షేత్రం ఈమధ్య భక్తుల రాకతో కిటకిటలాడు తోంది. మంత్రాలయంకు వచ్చే భక్తుల్లో చాలా మంది సొంత కార్లలో రావటం జరుగుతోంది. దగ్గరదగ్గర గ్రామాలనుంచి భక్తులు ఆటోల్లో వస్తున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ముందునుంచి శ్రీమఠం వరకు 167 నేషనల్ హైవే మధ్యలో సెంట్రల్ డివైడరు ఏర్పాటు చేయబడింది. భక్తుల వాహనాలు సెంట్రల్ డివైడరుకు ఇరువైపుల, దుకాణాలు, ప్రైవేటు లాడ్జిల ముందు ప్రధాన రోడ్డుపై పార్కు చేయటం జరుగుతోంది. దీంతో స్థానికులు, సమీపగ్రామాల ప్రజలు మంత్రాలయంకు రావటం జరుగుతోంది. దీంతో ఇటు వాహనాల వల్ల, కిక్కిరిసే భక్తులతో తరచూ మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్లో రద్దీ అధికమౌతోంది. ప్రధానంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదు. కావున స్థానిక పోలీసు అధికారులు ఈ సమస్యపై అవసరమైన చర్యలు చేపట్టకపోతే ప్రమాదాలు చోటుచేసుకుంటాయని చెప్పవచ్చు. భక్తుల వాహనాలు మంత్రాలయం టౌన్‌లోకి రాకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సమస్యపై ఇటు పోలీసు అధికారులతోపాటు, శ్రీమఠం యాజమాన్యం కూడా అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## అల్లా చల్లని చూపులతో వర్షం కురిపించాలని యాత్ర



ఆటోలో ప్రచారం నిర్వహిస్తున్న అబ్దుల్ గఫార్

ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ : వైశాఖ మాసంలో ఎండల ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అల్లా చల్లని చూపులతో వర్షం కురవాలని చల్లదనం రావాలని కోరుతూ మర్రిపల్లెకు చెందిన అబ్దుల్ గఫార్ ఆటోలో మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా ఎండలతో తీవ్ర ఒక్క పూట వడదెబ్బ ప్రభావంతో చాలామంది ఇబ్బందులు పడ్డారని వైశాఖ మాసములో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని అల్లా వర్షం కురిపించి వాతావరణాన్ని చల్లదనం చేయాలని కోరుతూ తాను ఆటో లో యాత్ర చేస్తున్నా అన్నారు.

## మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో

# పోలీసుల కార్డెన్ సెర్చ్

**- 14 మోటార్ సైకిళ్లు, 2 ఆటోలు స్వాధీనం - రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్**



ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ : నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏకలవ్య నగర్‌లో ఆదివారం పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి సూచనలతో కార్డన్ సర్చ్ నిర్వహించడం జరిగిందని మూడవ పట్టణ సిఐ నరసింహులు తెలిపారు. కార్డన్ సర్చ్‌లో భాగ ంగా సరైన ధృవపత్రాలు లేని 14 మోటర్ సైకిళ్లు, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెల్లువడిన తరువాత టపాకాయలు కాల్చడం, ఊరేగింపులు పూర్తిగా నిషేధమని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అన్నారు. చాలా మందిని బైండోవర్ చేశామని అన్నారు. బైండోవర్ అయిన వారు ఏదైనా నేరానికి పాల్పడితే బైండోవర్ కేసులో షూరిటీ ఇచ్చిన మొత్తం చెల్లించాల్సిందే అని అన్నారు. అలాంటి వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా బహిష్కరణ చేయవచ్చని అన్నారు. జూన్ 4వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం అందరు సామరస్యంగా ఉండాలని అన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దానమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## భారతావనిలో తొలి మహిళా ఎమ్మెల్యే ముత్తులక్ష్మిరెడ్డి



భారతదేశంలో మొదటి మహిళా ఎమ్మెల్యే ముత్తులక్ష్మిరెడ్డి

మంత్రాలయం,మేజరున్యూస్: ఎలెడీ ఆఫ్ మెనీ ఫస్ట్ ఈపదానికి సరైన నిర్వచనం ముత్తులక్ష్మి రెడ్డి. బ్రిటిష్ ఇండియాలోని తొలి మహిళా ఎమ్మెల్యే ఈమె. అంతేకాదు దేశంలోనే మొదటి హౌస్ సర్జన్ (డాక్టరు). స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు తొలి చైర్‌పర్సన్ ఈమె. లెజిస్లేటివ్ కౌన్సిల్ తొలి డిప్యూటీ ప్రెసిడెంటు. 1886 జూలై 30వ తేదీన ముత్తులక్ష్మి మద్రాసు రాష్ట్రంలోని పుదుక్కోటై ప్రాంతంలో జన్మించారు. ఈమె తల్లి చంద్రమ్మాళ్ ఒక దేవదాసి. ఆడపిల్లల చదువులపై ఆంక్షలున్న ఆకాలంలో ముత్తులక్ష్మి తన 13 ఏళ్ళ వయస్సులోనే 10 తరగతి పూర్తి చేశారు. కాలేజీ రోజుల్లో సరోజినాయుడు ఏర్పాటు చేసే సమావేశాలకు ముత్తులక్ష్మిరెడ్డి హాజరయ్యేవారట. అక్కడ మహిళల హక్కులు, వారి సమస్యలపై చర్చించేవారట. 1912లో మద్రాసు వైద్య కళాశాల నుంచి వైద్యవిద్యను పూర్తిచేసి దేశంలోనే తొలి హౌసర్జన్‌గా నిలిచారు. తర్వాత ఆమె ఉన్నత చదువుల కోసం ఇంగ్లాండుకు వెళ్ళారు. అదే సమయంలో ఉమెన్స్ ఇండియా అసోసియేషన్ అభ్యర్థన మేరకు మళ్ళీ భారత్‌కు వచ్చి రాజకీయాల్లో చేరారు. 1926లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు నామినేట్ అవటంతో దేశంలోనే తొలి ఎమ్మెల్యేగా నిలిచారు. దేవదాసీ వ్యవస్థరద్దు కోసం మద్రాస్ ప్రెసిడెన్సీలో బిల్లుపాస్‌చేయించి చట్టం తీసుకు రావటంలో కీలక పాత్ర పోషించారు.

సూర్య

సోమవారం | 27 మే 2024

### స్ట్రాంగ్ రూంల భద్రతాపరమైన చర్యలను

# కలెక్టర్ పరిశీలన




కమాండ్ కంట్రోల్ రూంలో స్ట్రాంగ్ రూంలను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా ఆర్‌జిఎం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మశీ కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి భద్రతాపరమైన చర్యలను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, మానిటరింగ్ రూం ద్వారా పర్యవేక్షణ గురించి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేసిన జనరేటర్లు, యుపిఎస్‌లను వినియోగిస్తూ కమాండ్ కంట్రోల్ రూంకు కనెక్ట్ చేయబడిన సీసీ ఫుటేజ్‌లను 24/7 నిరంతర నిఘాతో పపర్యవేక్షిస్తూ ఉండాలని భద్రతా సిబ్బందిని, సంబంధిత టెక్నీషియన్‌లను ఆదేశించారు. నిరంతరం ప్రసారాల్లో ఎలాంటి లోపాలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకుని రావడంతో పాటు తక్షణమే పరిష్కరించుకోవాలని ఆదేశించారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్‌లో సంతకాలు చేస్తూ అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూంలు ఉన్న ప్రాంతాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోను ప్రవేశించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. జూన్ 1నుంచి 10వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

# కఠిన చర్యలు తప్పవు: డీఎస్పీ

### – తాటిపాడు గ్రామంలో పోలీసు కవాతు



గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:** జిల్లా ఉన్నతాధికారి ఎస్పి రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు సూచనల మేరకు మండల పరిధిలోని తాటిపాడు గ్రామం, జూపాడుబంగ్లా గ్రామాలలో ఆదివారం రూరల్ సీఐ విజయ భాస్కర్, అర్బన్ సీఐ ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో, జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మినారాయణ పోలీసు సిబ్బందితో కలిసి తాటిపాడు గ్రామంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ విజయ భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. అలాగే గ్రామాల్లో 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని వివాదాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా గ్రామాల్లో రెచ్చగొట్టి చట్టవ్యతిరేఖ పనులకు ప్రేరేపించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కౌంటింగ్ రోజు ఎలాంటి బాణసంచా, ఎన్నికలలో గెలిచిన వారు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని వాటికి అనుమతులు లేవన ఆయన తెలిపారు. ప్రత్యేకంగా నేరచరిత్ర కలిగిన వారిపై పోలీసు నిఘా ఉంచడం జరిగిందని గ్రామాలలో ప్రజలందరు వివాదాలకు దూరంగా ఉంటూ కలిసిమెలసి ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మిడ్తూరు ఎస్ఐ జగన్‌మోహన్ యాదవ్, ముచ్చుమర్రి ఎస్ఐ జయశేఖర్, బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ నాగార్జున, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న రూరల్ సీఐ విజయ భాస్కర్



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## వైభవంగా లక్ష్మీ చెన్నకేశవస్వామి రథోత్సవం

**అవుకు, మేజర్‌న్యూస్ :** శ్రీ భూలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారికి రథోత్సవ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగాను, వైభవంగాను నిర్వహించారు. అందంగా అలంకరించిన రథంపై ఇరువురు దేవేరులతో శ్రీ స్వామి వారిని వేంచేపు చేసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామాన్ని తేరు బజారు నుంచి పురవీధుల గుండా మండపం వరకు రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని అవుకు మండల అద్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు రాజవంశీకుడు నంద్యాల త్రివిక్రమ వర్మ, టెంకాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవుకు ఉప సర్పంచ్ చల్లా రఘునాథ రెడ్డి, వైకాపా నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయ భాస్కర్ రెడ్డి, అనంతపురం అర్బన్ డెవెలప్‌మెంట్ ఛైర్మెన్ మహాలక్ష్మి శ్రీనివాస్, సి.ఐ బత్తిని మధుసూదన గౌడ్, బత్తిని మద్దిలేటి గౌడ్ పలువురు పురప్రముఖులు రైతు సంఘం వారు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ స్వామి వారిని సేవించుకున్నారు. దారి పొడవునా చెక్క భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజలందరూ ముక్తకంఠంతో జై చెన్నకేశవ అని రథాన్ని లాగారు.

## కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నాం

### – పాణ్యం నియోజకవర్గ ఆర్‌వో, జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పాణ్యం నియోజకవర్గంలో సాధారణ ఎన్నికల కౌంటంగ్ కోసం ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తున్నామని పాణ్యం నియోజకవర్గ ఆర్‌వో, జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. ఆదివారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. 138 పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ కోసం రాయలసీమ యూనివర్సిటీ ఇంజనీరింగ్ బ్లాక్ మొదటి అంతస్తులోని 112 నెంబర్ కౌంటింగ్ హాల్‌లో పోస్టల్ బ్యాలెట్స్‌ను, 108, 109 నెంబర్ కౌంటింగ్ హాళ్లలో అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్, 103, 104 నెంబర్ కౌంటింగ్ హాళ్లలో పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ నిర్వహించేలా ఏర్పాటు చేపడుతున్నామన్నారు. కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్‌లను సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. కౌంటంగ్ హాల్‌లో కౌంటింగ్ నిర్వహణకు 14కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 26రౌండ్లతో పూర్తి అవుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను నిషేధించడం జరిగిందన్నారు.

## ఉమెన్స్ ఫుట్‌బాల్ విజేత లక్ష్య ఫుట్‌బాల్ జట్టు



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగర శివారులోని రిడ్జ్ పాఠశాలలో లక్ష్య ఫుట్‌బాల్ సెంటర్ ఆధ్వర్యంలో గత రెండురోజులుగా నిర్వహిస్తున్న ఉమెన్స్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో ఫైనల్‌లో కర్నూలు లక్ష్య సెంటర్, నిజమాబాద్ జట్లు తలపడ్డాయి. అయితే పూర్తి సమయానికి డ్రా కావడంతో షూట్ అవుట్స్‌లో కర్నూలు లక్ష్య టీం 4-3తేడాతో విజయం సాధించింది. రెండవ స్ధానంలో నిజామాబాద్, మూడవ స్ధానంలో నల్గొండ జట్టు నిలిచాయి. రిడ్జ్ పాఠశాల అధినేత గోపినాథ్, కర్నూలు జిల్లా ఫుట్‌బాల్ ప్రెసిడెంట్ ముప్ప రాజశేఖర్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ బ్రహ్మకుమార్, పాల్ విజయ్‌కుమార్, జగదీష్, మహేష్, రాజశేఖర్, శ్రీనివాసులు, నాగేంద్ర పాల్గొన్నారు.

### మహానంది క్షేత్రంలో కొనసాగుతున్న

# భక్తుల రద్దీ



మహానంది క్షేత్రంలో క్యూలైన్లలో వేచివున్న భక్తులు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానందిలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆదివారం వేలాది మంది భక్తులు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లను దర్శించు కున్నారు. సుదూర ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు ఆలయంలోని పుష్కరణీలలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం క్యూ లైన్లలో వేచి వుండి శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలోని గోశాలలో పశుగ్రాసాన్ని విక్రయించి ఆవులకు తినిపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాహు, కేతు పూజలను భక్తులు నిర్వహించారు.



గోవులకు పశు గ్రాసాన్ని తినిపిస్తున్న భక్తులు